ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.08.05.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈరోజు న్యూఢిల్లీలో అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తుంది.
2. సామాజిక మాధ్యమ వేదికల ద్వార విద్రోహక శక్తులు చేసే జాతి వ్యతిరేక ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని పాకిస్తాన్, నేపాల్ సరిహద్దు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లను కేంద్ర హోంమంత్రి అమిత్ షా కోరారు.
3. భారత్ తన వనరుల సద్వినియోగానికి సర్క్యూలర్ ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి కట్టుబడి ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చెప్పారు.
4. ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో గత రాత్రి కోల్‌కతాలో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టును 2 వికెట్ల తేడాతో ఓడించింది.

-------------------------

**GOVT ALL PARTY MEETING**

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈరోజు న్యూఢిల్లీలో అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ సమావేశంలో, వివిధ రాజకీయ పార్టీల

నాయకులకు ఆపరేషన్ గురించి ప్రభుత్వం వివరిస్తుంది. పార్టీలకు అతీతంగా నాయకులు ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఉగ్రవాదులపై సాయుధ దళాల చర్య పట్ల హర్షం వ్యక్తం చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైనా మద్దతిస్తామని ప్రతిపక్షాలు చెప్పిన సంగతి తెలిసిందే...

**NSD**

--------------------

**NEW EVE SHAH - CM'S MEETING**

సామాజిక మాధ్యమ వేదికల ద్వార విద్రోహక శక్తులు చేసే జాతి వ్యతిరేక ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని పాకిస్తాన్, నేపాల్ సరిహద్దు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లను కేంద్ర హోం మంత్రి అమిత్ షా కోరారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన భద్రత సమీక్ష సమావేశంలో అమిత్ షా పాల్గొని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసుకొని  చర్యలు తీసుకోవాలని కోరారు. సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంచుకోవాలని, అదేవిధంగా సున్నిత ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిటం చేయాలని సూచించారు. ప్రజల్లో అభద్రత భావం పెరగకుండా రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక పరిపాలన సిబ్బంది, సైన్యము ప్యారా మిలటరీ బలగాల మధ్య సమన్వయాన్ని పెంచాలని సూచించారు మాక్  డ్రిల్ కొరకు జారీ చేసిన మార్గదర్శకలను రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించి సన్నాహక చర్యలు చేపట్టాలని అన్నారు .అత్యవసర సేవలైన వైద్యం, అగ్నిమాపక సేవలు కు ఎలాంటి అంతరాయం జరగకుండా చూడాలని అన్నారు .ఆపరేషన్ సింధూర్  చేపట్టడం పట్ల అమిత్ షా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు. భారత సైన్యాన్ని, పౌరులను సరిహద్దులకు సవాలు

విసిరిన విద్రోహ శక్తులకు ఆపరేషన్ సింధూర్ గట్టి సమాధానమని అన్నారు. మ ఉగ్రవాదం పట్ల జీరో టోలరెన్స్ విధానంలో భాగంగా మోడీ ప్రభుత్వము ఆపరేషన్ సింధూరం చేపట్టిందని అన్నారు. ఈ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జమ్మూకాశ్మీర్ లద్దాక్  లెఫ్టినెంట్  గవర్నర్లు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ,పంజాబ్ ,రాజస్థాన్ గుజరాత్ ,పశ్చిమ  బెంగాల్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు,సిక్కిం ప్రభుత్వ ప్రతినిధి పాల్గొన్నారు.

**NSD**

--------------------

**NIA- PAHALGAM**

పహల్గామ్ ఉగ్రవాద దాడికి సంబంధించి మరింత సమాచారం, ఫోటోలు, వీడియోలు ఉంటే వెంటనే తమతో పంచుకోవాలని జాతీయ భద్రతా సంస్థ **NIA** టూరిస్టులకు, సందర్శకులకు, స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేసింది. అటువంటి వారంతా 96 54 95 88 16 మొబైల్ నంబర్ పైనా లేదా 011 - 24 36 88 00 ల్యాండ్ లైన్ కు గాని ఫోన్ చేయవచ్చని **NIA** సూచించింది. ఇప్పటికే పహల్గామ్ ఉగ్రవాద దాడికి సంబంధించి గణనీయ సంఖ్యలో ఫోటోలు, వీడియోలు తమకు అందాయని, వాటిని పరిశీలిస్తున్నామని తెలిపింది.

**NSD**

--------------------

**NEW RAJNATH - OPERATION SINDOOR**

ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సాయుధ దళాలు తమ ధైర్య సాహసాలు ప్రదర్శించడం ద్వారా చరిత్ర సృష్టించాయని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా సాయుధ బలగాలు ఖచ్చితత్వం, అప్రమత్తత,

సున్నితత్వంతో వ్యవహరించాయని, ప్రణాళిక బద్ధమైన వ్యూహంతో నిర్ధేషించిన లక్ష్యాలను ధ్వంసం చేశాయని అన్నారు. న్యూఢిల్లీలో ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 50 సరిహద్దు రహదారుల సంస్థ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ రాజ్ నాథ్ సింగ్... ఆపరేషన్ సిందూర్ సమయంలో పౌరులకు ఎటువంటి నష్టం జరగకుండా సాయుధ దళాలు సున్నితత్వం ప్రదర్శించాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించడానికి భారతదేశం - స్పందించే హక్కును ఉపయోగించుకుందని, ఈ చర్య ఆలోచనాత్మకంగా ఒక క్రమ పద్ధతిలో ప్రారంభించారని రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

**NSD**

--------------------

**REV. CHHATTISGARH-KILLED WITH V/C**

చత్తీస్గడ్ లో భద్రత బలగాలకు మావోయిస్టుల కు జరిగిన ఎన్కౌంటర్లో 22 మంది మావోయిస్టులు మరణించారు. తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన చత్తీస్గడ్ లోనే కర్రెగుట్ట కొండ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమైన సమాచారం అందుకొని గత రెండు వారాలుగా భద్రతా బలగాలు జరిపిన జాయింట్ ఆపరేషన్ లో 22 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. నిన్న ఉదయం ఈ ఎన్కౌంటర్ జరిగింది అంతకుముందు నలుగురు మహిళ మావోయిస్టుల మృతదేహాలను కూడా గుర్తించడంతో మరణించిన మావోయిస్టుల సంఖ్య 26 కు చేరింది. ఈ ప్రత్యేక ఆపరేషన్లో సిఆర్పిఎఫ్ బలగాలు పోలీసులు జిల్లా రిజర్వ్ గార్డు పాల్గొన్నారు. సీనియర్ సిఆర్పిఎఫ్ పోలీసు అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారు.

**NSD**

--------------------

**EAM-NSA OPERATION SINDOOR**

సీమాంతర ఉగ్రవాదంపై ఆపరేషన్ సింధూర్ పేరిట భారత్ తీసుకున్న చర్యలపై విదేషాంగ మంత్రి డాక్టర్ ఎస్. జయశంకర్ స్పెయిన్,జర్మనీ, ఖతార్ జపాన్ దేశాల విదేశాంగ మంత్రులతో నిన్న మాట్లాడారు.అలాగే జాతీయ భద్రత సలహాదారు అజిత్ డొబల్ కూడా వివిధ దేశాల జాతీయ భద్రతా సలహాదారులతో మాట్లాడి పాకిస్తాన్ ,పాక్ ఆక్రమిత జమ్మూకాశ్మీర్లో ఉగ్రవాదులపై, ఉగ్రవాద మౌలిక వసతులపై భరత్ జరిపిన దాడి గురించి వివరించారు.

**NSD**

--------------------

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**NSD**

--------------------

**REDDY-MINES**

భారత్ తన వనరులను సముచితంగా ఉపయోగించుకోవడానికి సర్క్యూలర్ ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి కట్టుబడి ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చెప్పారు. న్యూఢిల్లీలో నాన్-ఫెర్రస్ మెటల్ రీసైక్లింగ్ వెబ్‌సైట్, స్టేక్‌హోల్డర్స్ పోర్టల్‌ను ప్రారంభిస్తూ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పోర్టల్ రీసైక్లింగ్ ల్యాండ్‌స్కేప్‌లో రియల్ టైం విజిబిలిటిని అందించడమే గాక అంతరాలను

తొలగించి నిర్ణయక సమాచారాన్ని భాగస్వాములకు అందిస్తుందని అన్నారు. మౌలిక సదుపాయాలు, నైపుణ్యాల ఆవశ్యకతలను గుర్తించడం, అవగాహనను ప్రోత్సహించడం ద్వారా, ఈ పోర్టల్ దేశంలోని నాన్-ఫెర్రస్ మెటల్ రంగంలో పారదర్శకత, సామర్థ్యం స్థిరత్వాన్ని పెంచుతుందని మంత్రి అన్నారు.

**NSD**

--------------------

**ROHIT- TEST CRICKET RETIREMENT**

రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించారు. సామాజిక మాధ్యమ పోస్టు ద్వారా తన నిర్ణయాన్ని ప్రకటించాడు. రోహిత్ శర్మ 67 టెస్టుల్లో 40.57 సగటుతో 4301 పరుగులు చేశాడు, వాటిలో 12 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

**NSD**

--------------------

**NT. IPL-CRICKET**

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో గత రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టును 2 వికెట్ల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. చెన్నై సూపర్ కింగ్స్ 19.4 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేధించింది.

**NSD**

--------------------

**MORN. LADAKH- TOURISTS-FREE ACCOMMODATION**

సిందూర్ ఆపరేషన్ తర్వాత లడఖ్‌లోని లేహ్ విమానాశ్రయం మూసివేసిన కారణంగా విమానాలు రద్దు చేయడంతోన సాధారణ పర్యాటకులకు ఉచిత వసతిని అందిస్తున్నారు. హోటళ్ళు లేదా అతిథి గృహాల నుండి చెక్ అవుట్ చేసి లేహ్‌లో చిక్కుకున్న పర్యాటకులు ఆతిథ్య పరిశ్రమ నుండి ఈ ఉపశమనాన్ని పొందవచ్చు. సిందూర్ ఆపరేషన్ తర్వాత లేహ్ సెక్టార్‌కు షెడ్యూల్ చేయబడిన అన్ని విమానాల రద్దు కారణంగా వేలాది మంది పర్యాటకులు లడఖ్‌లో చిక్కుకున్నారు.

**NSD**

--------------------

**ADD AIR STRIKE-WORLD REACTIONS**

ఉగ్రవాదులపై ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్ కు ప్రపంచ దేశాలు మద్దతు పలికాయి. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్ లోనూ 9 ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో జరిపిన దాడికి ఇజ్రాయెల్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. భారత్ కు ఆత్మ రక్షణ హక్కు ఉందని, అమాయకులపై హేయమైన నేరాలకు పాల్పడుతున్న తమకు తలదాచుకునేందుకు ఎక్కడా స్థానం లేదనే విషయాన్ని ఉగ్రవాదులు తెలుసుకోవాలని, భారత్ లోని ఇజ్రాయెల్ రాయబారి ర్యూవెన్ అజార్ స్పష్టం చేశారు. ఉగ్రవాద దాడులను రష్యా ఉపేక్షించదని, అది ఏ రూపంలో ఉన్న రూపు మాపడానికి అంతర్జాతీయ సహకారాన్ని స్వాగతిస్తుందని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి మరియా జకోరవా అన్నారు. భారత్, పాకిస్తాన్ దేశాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసిన జపాన్ విదేశాంగ మంత్రి ఇవాయ తకేషీ – ఉగ్రవాదానికి తమ దేశం పూర్తి వ్యతిరేకమని స్పష్టం చేశారు.

**NSD**

--------------------

ఎండ్

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------------

**SANJIO** **EP-I**
**07.05.2025**

**NEW EVE SHAH - CM'S MEETING**

Union Home Minister Amit Shah today asked the Lieutenant Governors and Chief Ministers of border states adjoining Pakistan and Nepal to keep strict vigil on anti-national propaganda by unwanted elements in social and other media platforms. Mr Shah while chairing a security review meeting in New Delhi also directed them to take prompt action in coordination with state governments and central agencies. The Home Minister said that every effort should be made to maintain seamless communication and the security of vulnerable points should also be further strengthened. He asked the states to stop spreading unnecessary fear among the public and take steps to spread awareness among the people against rumours. He said that coordination between the local administration, army and paramilitary forces should be further enhanced.

He further directed all states to make their preparations as per the guidelines issued for the mock drill. Mr Shah also underlined that arrangements should be made for smooth operation of essential services like hospitals and fire brigade as well as ensure the uninterrupted supply of essential goods.

During the meeting, the Home Minister also expressed gratitude to Prime Minister Narendra Modi for his decision regarding Operation Sindoor.

He stated that Operation Sindoor is a befitting reply from Bharat to those who dare to challenge India’s borders, military, and citizens. Mr Shah said that, without ignoring the Pahalgam terrorist attack, an appropriate response was given through Operation Sindoor, sending a strong message to the world. He added that Operation Sindoor is a testament to the Modi government's zero tolerance policy against terrorism to the entire world. He said that the unity shown by the country at this time has boosted the morale of the countrymen. The meeting was attended via video conferencing by the Lieutenant Governors of Jammu and Kashmir and Ladakh, Chief Ministers of Uttar Pradesh, Uttarakhand, Punjab, Rajasthan, Gujarat, and West Bengal, and a representative from the Sikkim government.

**<><>PALLAVI/ANAND/1955 HRS**

**PARAS MP-II**
**08.05.2025**
**ROHIT- TEST CRICKET RETIREMENT**

Rohit Sharma has announced his retirement from Test Cricket with immediate effect. He announced his decision via a social media post. Rohit has scored 4301 runs in 67 Tests with 12 hundreds and 18 half centuries at an average of 40.57.

Meanwhile, the 38-year-old cricketer will continue to represent India in ODIs. <><>

**CB/NET/GK/0533 HRS**

**PARAS:MS NP-II 07.05.2025**
**NT. IPL-CRICKET**

In IPL T20 Cricket, Chennai Super Kings defeated Kolkata Knight Riders by two wickets at Eden Gardens in Kolkata tonight.

Opting to bat first, Kolkata Knight Riders set a target of 180 runs. They scored 179 for 6 wickets in stipulated 20 overs. Chennai Super Kings surpassed the target scoring 183 runs for the loss of 8 wickets in 19.4 overs.

**<><><>NET/0038 HRS**

**PARAS** **NP I**
**7.5.25**
**GOVT ALL PARTY MEETING**
Government has convened an all party meeting in New Delhi tomorrow in the wake of Operation Sindoor. During the meeting, the leaders of different political parties will be briefed by the government on the Operation. Leaders cutting across party lines have lauded Operation Sindoor and expressed pride at Armed Forces' action against terrorists. Opposition had earlier extended its support for any action that the government takes in the aftermath of Pahalgam terror attack.

<><>SUPARNA/0014 HRS

**SANJIO::NIR** **EP-I**
**07.05.2025**

**REV. CHHATTISGARH-KILLED WITH V/C**

In Chhattisgarh, at least 22 Maoists have been killed in an encounter with security forces. The encounter took place in Bijapur district of the state.**(V/C-VIKALP SHUKLA)**
***After receiving information about the presence of a large number of Maoists on the Karregutta hill located on the border of Telangana state in Bijapur district of Chhattisgarh, various security forces have been conducting a joint operation for the last two weeks and have surrounded this hill. An encounter started between the security forces and the Maoists early this morning. So far, the bodies of 22 Maoists have been recovered. Earlier, the bodies of four female Maoists have been recovered during this operation. In this way, a total of 26 Maoists have been killed during this operation so far. Personnel of CRPF, Police, District Reserve Guard and Special Task Force are involved in this operation. Senior officers of CRPF and Police are constantly monitoring this entire operation. Vikalp Shukla, Akashwani News, Raipur***

**SANJIO** **EP-I**

**07.05.2025**
**EAM-NSA OPERATION SINDOOR WITH VC**

**External Affairs Minister Dr S Jaishankar today spoke with his counterparts from countries including Spain, Germany, France, Qatar and Japan and discussed India's firm response to cross border terrorism under Operation Sindoor. National Security Advisor Ajit Doval also spoke with his counterparts of several countries soon after the focused strikes on terrorists and terrorist infrastructure at nine sites in Pakistan and Pak occupied Jammu and Kashmir. NSA will be in touch with his counterparts in the days ahead.**
**More from our correspondent:**

**V/C-PALLAVI/AMAN (In Dubbing)**

***During the conversation with his counterparts, External Affairs Minister Dr S Jaishankar appreciated the solidarity and support of these countries in the wake of the Pahalgam terrorist attack. He also discussed ensuring zero tolerance for terrorism over the call. Meanwhile, the Ministry of External Affairs also briefed the envoys of Permanent and Non-Permanent Members of UNSC including France, China, Russia and others. On the other hand, the National Security Advisor Ajit Doval also briefed his counterparts on actions taken and method of execution, which was measured, non-escalatory and restrained. He emphasised that India had no intent to escalate but was well prepared to retaliate resolutely if Pakistan decided to escalate. PALLAVI PARMAR, AKASHVANI NEWS, DELHI***

**<><>PALLAVI/ANAND/2010 HRS**

**REDDY-MINES**

Coal and Mines Minister G. Kishan Reddy today emphasized that India is committed to building a circular economy that optimally utilises its resources. The Minister made these remarks while inaugurating the Non-Ferrous Metal Recycling Website and Stakeholders Portal in New Delhi. The Minister said that this portal will not only provide real-time visibility into the recycling landscape but also empower all stakeholders to make informed decisions, bridge gaps, and unlock the full potential of our non-ferrous metal sector. He said, by identifying infrastructure and skill gaps and promoting standards, certification, and awareness, the platform will boost

transparency, efficiency, and sustainability in India’s non-ferrous metal sector. Minister of State for Coal and Mines Satish Chandra Dubey and senior officials from the Ministry of Mines were also present on the occasion.

**<><>PALLAVI/2045 HRS**

**PARAS::DIVYA MP-I 08.05.2025**

**MORN. LADAKH- TOURISTS-FREE ACCOMMODATION**

In Ladakh, the standard tourists whose outbound flights have cancelled due to closure of Leh Airport after Sindoor Operation are being offered free accommodation as complementary gesture during their unplanned extended stay in the region. Tourists who have checked out from the hotels or guest houses and are stranded in Leh can avail this relief gesture from the hospitality industry. Thousands of tourists are stranded in Ladakh due to cancellation of operation of all the scheduled flights to Leh Sector following Sindoor Operation. All the stakeholders of Hospitality industry of Ladakh under the banner of All Ladakh Hotel and Guest House Association (ALHAGHA) yesterday announced their unified decision to express their support and care to the tourists during the unseen situations.

**CB/YANGCHAN DOLMA/LEH/ 0609 HRS**